అడ్డగోలు హామీలతో అధికారంలోకి కాంగ్రెస్

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 20: అడ్డగోలు హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య విమర్శించారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిందలు వేస్తూ విమర్శలు చేయడం పరిపాటిగా మార్చుకున్నాడని అన్నారు. తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.15వేలు రైతు భరోసా ఇస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ ముగిసినా ఇప్పటికీ రూపాయి ఇవ్వకుండా రైతులను మోసం చేశారన్నారు. రూ.2లక్షలు రుణమాఫీ చేశానని ప్రకటించిన రేవంత్‌రెడ్డి అందులో యాభై శాతం చేయలేదన్నారు. అడ్డగోలు హామీలిచ్చిన కాంగ్రెస్ నేతలందరికీ ప్రజల చేతుల్లో చీత్కారం తప్పదన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడిన మాటలు చూస్తుంటే విడ్డూరంగా ఉందన్నారు. పూర్తిస్థాయి సర్వేలు చేసి రైతు భరోసా ఇస్తామని చెప్పాడన్నారు. రూ.35వేల కోట్లు ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ రూ.17వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసే వరకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ రైతులకు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. రైతులకు ప్రతి పంటకూ రూ.500 బోనస్ ఇస్తామని చెప్పారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రెండు పంటలు వచ్చినా ఏ ఒక్క పంటకు బోనస్ ఇవ్వలేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కేకే మహేందర్‌రెడ్డి ఎన్నికల సమయంలో మాట్లాడిన మాటలను ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. కల్లాల దగ్గరకు వచ్చే నాయకులను రైతులు నిలదీయాని పిలుపునిచ్చారు.

గల్లీస్థాయి నాయకుడిలా 'బండి' మాటలు

కేంద్ర మంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్ గల్లీస్థాయి మాటలు మాట్లాడుతున్నాడని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య విమర్శించారు. మతం పేరుతో రాజకీయం చేయడం మాత్రమే తెలిసిన నాయకుడన్నారు. గ్రూప్-1 అభ్యర్థులకు మద్దతు తెలిపినట్లు కొత్త డ్రామాకు తెరలేపిండన్నారు. బండి సంజయ్ గత ప్రభుత్వంపై విమర్శలు చూస్తే రేవంత్‌రెడ్డికి మద్దతుగా మాట్లాడుతున్నాడన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన, అభివృద్ధి, రైతాంగం, విద్యాలయాలు, తదితర అభివృద్ధి పనులతో ఆయనకు ఎటువంటి సంబంధం లేదన్నారు. కేటీఆర్‌కు వ్యతిరేకంగా రేవంత్‌రెడ్డికి తొత్తుగా మాట్లాడిన సంజయ్ మాటలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. అనేక సంవత్సరాలుగా అణిచివేయబడిన రాష్ట్రాన్ని కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి చేశాడన్నారు. సిరిసిల్లను అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపిన నాయకుడు కేటీఆర్ అని చెప్పారు. నీచమైన బుద్ధితో రేవంత్‌రెడ్డితో ములాఖత్ అయిన సంజయ్ తమ నాయకులపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. చేతనైనే కేంద్రం నిధులు తెచ్చి కరీంనగర్ పార్లమెంట్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ రాజిరెడ్డి, వెంకటరమణారావు, కుంబాల మల్లారెడ్డి, మాట్ల మధు, బాలకృష్ణ, మ్యాన రవి, వీరగోని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పాత పద్ధతిలోనే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు అరుణ్ కుమార్

మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు అరుణ్‌కుమార్

కలెక్టరేట్, అక్టోబర్ 20 : గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను పాత పద్ధతిలోనే నిర్వహించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని బీవైనగర్‌లో కార్మిక భవన్‌లో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారపు అరుణ్ కుమార్ మాట్లాడుతూ, జీవో నెంబర్ 55 ప్రకారమే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని కోర్టు కేసులు లేకుండా అభ్యర్థులందరి సమస్యలు పరిష్కరించి పకడ్బందీగా నిర్వహించాలన్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ పోరాటం చేస్తున్న అభ్యర్థులపై కాంగ్రెస్ ప్రభుత్వం లాఠీచార్జి చేయడం అమానుషమని అన్నారు. జీవో నెం.29 తీసుకుని వచ్చి జనరల్ కోటాలో ఎంపికైన రిజర్వ్ అభ్యర్థులకు జనరల్ కోటాలో పరిగణించకుండా రిజర్వ్ కోటాలో పరిగణించి ఇతర అభ్యర్థులు నష్టపోకుండా ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూపీఎస్సీ తరహాలోనే ప్రిలిమ్స్ హాల్ టికెట్ నెంబర్లతోనే మెయిన్స్ ఆన్సర్ బుక్లెట్స్‌పై ముద్రించి పరీక్ష నిర్వహించి, అభ్యర్థుల అనుమానాలు నివృత్తి చేయాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. ఇక్కడ డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మహేశ్, నాయకులు దినకర్, నాగరాజు, అనిల్ మహేశ్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

జీవో 29ను రద్దు చేయాలి

సుద్దాలలో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న నేతలు

కోనరావుపేట, అక్టోబర్ 20: రాజ్యాంగ విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రూపు-1 రీ నోటిఫికేషన్‌లో భాగంగా తెచ్చిన 29 జీవోను వెంటనే రద్దు చేయాలని భీం ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్‌కుమార్ కోరారు. సుద్దాల గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించి మాట్లాడారు. జీవో వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ప్రభుత్వం వెంటనే రద్దు చేయకపోతే పెద్దఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఇక్కడ ఎర్రవెల్లి సందీప్‌రాజు, దొబ్బల అరుణ్, ప్రవీణ్, దిలీప్, సుధీర్, అక్షయ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ ద్యావనపల్లి ప్రమీల W/o. శ్రీనివాస్ H.No.10-91, రాజీవ్‌నగర్, ముష్కిపల్లి గ్రామం సిరిసిల్ల మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా గారు సోయినేని కరుణాకర్ S/o. నర్సయ్య గారి వద్ద నుండి H.No.11-80/4 రాజీవ్‌నగర్ సిరిసిల్ల లోని Tin-shed భాశీస్థలంతో సహా 142 చ|| గజాలు రిజిష్టర్ సేల్‌డీడ్ దస్తావేజు నెం. 1195/2019 SRO సిరిసిల్ల ద్వారా నాక్లయింట్ ప్రమీల కొనుగోలు చేశారు. దీని యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నం.8081/2017 గలది. నాక్లయింట్ సిరిసిల్ల నుండి సిద్దిపేటకు ప్రయాణం చేస్తుండగా పోయింది. ఎవరికైనా దొరికినచో నాకు గాని, నాక్లయింట్‌కు గాని అప్పగించగలరు. మరియు ఇట్టి ఆస్తి పై ఎవ్వరికైన అభ్యంతరాలు ఉన్నచో (7) రోజులలో తెలుపగలరు. తరువాత వచ్చిన అభ్యంతరాలు చెల్లనేరవు నాక్లయింట్ బ్యాంక్ లోన్కై సంప్రదించనున్నారు.

Sd/- JUPELLI SRINIVASRAO
Advocate
Sircilla Cell: 9440429863

రైతులను నిండా ముంచిన కాంగ్రెస్

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహా రెడ్డి

ఇల్లంతకుంట, అక్టోబర్ 20 : మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎకరాకు రూ .15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రైతులకు మొండి చెయ్యిచూపిందని తెలిపారు. 10 సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఎకరాకూ సంవత్సరానికి రూ.10 వేలు అందించి రైతులకు పెట్టుబడి సహాయాన్ని అందించిన ఘన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దగ్గిందని పేర్కొన్నారు. మోసం చేస్తూ పబ్బం గడుపుకునే కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులే తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.

సిరిసిల్ల రూరల్ : చంద్రంపేట చౌరస్తాలో ప్రధాన రోడ్డుపై ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ముస్తాబాద్ : రహదారిపై ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

హోరెత్తిన నిరసనలు

- కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఎగవేతపై బీఆర్ఎస్ శ్రేణుల ఆగ్రహం
- ధర్నాలు, సీఎం దిష్టిబొమ్మల దహనం

కాంగ్రెస్ సర్కారు రైతు భరోసాతోపాటు రైతులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ధర్నాలు, రాస్తారోకో చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. పలుచోట్ల సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.

ఎల్లారెడ్డిపేట: రహదారిపై బైఠాయించి నినదిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 20: రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులను నిర్లక్ష్యం చేస్తుందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సర్వే రిపోర్టు ఆధారంగా రైతు భరోసా ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గత పంటకు రైతు భరోసా ఇవ్వబోమని చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. వరి ధాన్యం ఉత్పత్తిలో దేశంలోని తెలంగాణ మొదటి స్థానంలో ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పాతూరి రాజిరెడ్డి, నాయకులు పోచవేని ఎల్లయ్య, మ్యాన రవి, గుగ్గిళ్ల అజయ్‌గౌడ్, వీరగోని శ్రీనివాస్, ప్రభుదాస్, మాస అనీల్, బైకని రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకోకపోతే మరో ఉద్యమానికి సిద్ధం

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 20 : రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే మరో ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నామని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న అన్నారు. మండల కేంద్రంలో రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరసనగా బీఆర్ఎస్ నాయకులు ప్రధాన రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు మాట్లాడుతూ, మొన్న రైతులకు రుణమాఫీ చేస్తామని కనీసం సగం మందికి కూడా చేయకుండా రైతులకు ఇబ్బందులు కలిగించిందన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ బండి దేవదాస్, మాజీ ఎంపీపీ పడిగెల మానస, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధు, నాయకులు పడిగెల రాజు, పూసపల్లి సరస్వతి, మిట్టపల్లి జవహర్ రెడ్డి, అవధూత మహేందర్, సత్యనారాయణ రెడ్డి, గుండు ప్రేమ్‌కుమార్, కోడం సంధ్యారాణి, చంద్రారావు, మదన్, కుంటయ్య, బాలయ్య, శ్రీనివాస్ గౌడ్, వెంకటరమణారెడ్డి, తదితరులున్నారు.

ముస్తాబాద్, అక్టోబర్ 20: రైతు భరోసాపై మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట పట్టణాధ్యక్షుడు ఎద్దండి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు నరసింహారెడ్డి మాట్లాడుతూ, రైతు భరోసా పేరు మీద రైతులందరికీ రైతు బంధు ఇచ్చే పరిస్థితి ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరినీ మోసం చేస్తుందన్నారు. రైతులకు పెట్టుబడి కింద తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదకొండుసార్లు రైతు బంధు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల గారడీ చేస్తూ కాలం వెళ్లదీస్తుందే తప్ప ఎన్నికల హామీలు నెరవేర్చడం లేదన్నారు. రాష్ట్రంలో రైతులందరూ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మీద కన్నెర్ర చేస్తున్నారని రాబోయే రోజుల్లో కాంగ్రెసును ప్రజ లు, రైతులందరూ భూస్థాపితం చేస్తారన్నారు. బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలవుతున్నా ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా నెరవేర్చలేదని, రెండు లక్షల రుణమాఫీని యాభై శాతం రైతులకు కూడా రాలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు నల్ల నర్సయ్య, సర్వర్‌పాషా, కొమ్ము బాలయ్య, చెవుల మల్లేశం, శీలం స్వామి, అన్వర్, నవాజ్, శ్రీనివాస్, యాది మలేశ్‌యాదవ్, ముక్క మల్లయ్య, నాయకులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 20: రైతు భరోసాపై కేబినెట్ సబ్ కమిటీ నివేదిక పిదప వచ్చే పంట కాలానికి రైతు భరోసా ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో వీర్నపల్లి బీఆర్ఎస్ పార్టీ పక్షాన నిరసన తెలిపారు. వీర్నపల్లి మండల కేంద్రంలో రైతు భరోసా ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ సురేశ్‌నాయక్ తదితరులున్నారు.

ప్రజాక్షేత్రంలో నిలదీస్తాం

వేములవాడ, అక్టోబర్ 20 : ఎన్నికలకు ముందు రైతు భరోసాను కల్పిస్తామని మాటా ఇచ్చి, వర్షకాలం పంటలు ముగిసినా ఇవ్వకపోవడంపై కాంగ్రెస్ పభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో నిలదీస్తామని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ చౌక్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతు రుణమాఫీలోనూ అనేక మెలికలు పెట్టి సగం మంది రైతులను తప్పించారని ఆరోపించారు. రైతుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రజా క్షేత్రంలో నిలదీస్తామన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు గొస్కుల రవి, వేములవాడ పట్టణ కార్యదర్శి కందుల క్రాంతికుమార్, రూరల్ సెస్ డైరెక్టర్ దేవరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు, మాజీ వైస్ చైర్మన్ బాల్ రెడ్డి, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, జోగిని శంకర్, నరాల శేఖర్, గోలి మహేశ్, నాయకులు రామతీర్థపు రాజు, కుమ్మరి శ్రీనివాస్, ఏశ తిరుపతి, కమలాకర్‌రెడ్డి, వెంగళ శ్రీకాంత్, పిట్టల వెంకటేశ్, వాసం శ్రీనివాస్, నరాల దేవందర్, గన్నమనేని రామారావు, పైడి శ్రీనివాస్, ముద్రకోల వెంకటేశం, వెంకట్‌రెడ్డి, మల్లేశం ఉన్నారు.

బూటకపు హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్

వేములవాడ రూరల్, అక్టోర్ 20 : బూటకపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి అన్నారు. వేములవాడ అర్బన్ మండలం మారుపాక నందికమాన్ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మ్యాకల రవి మాట్లాడుతూ, వర్షకాలం రైతు బంధును విడుదల చేయాలని కోరుతూ రోడ్డుపై బైటాయించి రాస్తారోకో నిర్వహించారు. అబద్ధపు హామీలతో రైతులను కాంగ్రెస్ ప్రభు త్వం మోసం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ హరిచరణ్, మాజీ ఎంపీపీ బూర బాబువజ్రమ్మ, మాజీ వైస్ ఎంపీపీ ఆర్‌సీ రావు, మాజీ సర్పంచులు కొండపల్లి వెంకటరమణారావు, రాసూరి రాజేశం, నాయకులు సందీప్‌రెడ్డి, శ్రీనివాస్, హరికృష్ణ, శ్రీనివాస్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట, అక్టోబర్ 20: ప్రభుత్వం రైతులకు రైతు భరోసా విడుదల చేయాలని నిరసిస్తూ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నేతలు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఇక్కడ సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, సింగిల్ విండో చైర్మన్లు సంకినేని రామ్మోహన్‌రావు, బండ నర్సయ్య, నేతలు రాఘవరెడ్డి తదితరులున్నారు.

రుద్రంగి, అక్టోబర్ 20: రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా రుద్రంగి మండల కేంద్రంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు దయ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో నాయకులు ఇందిరాచౌక్‌లో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, రబీ ముగిసిన రైతులకు పంటలకు పెట్టుబడి కోసం అందించే రైతు భరోసా ఇవ్వలేదన్నారు. ఖరీఫ్‌లోనైనా రెండు పంటలకు సంబంధించిన రైతు భరోసాను ఇవ్వాలని డిమాండ్ చేశారు. హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతులను అరిగోస పెడుతుందన్నారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మాజీ ఎంపీటీసీలు మంచె రాజేశం, జమీల బేగం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ కంటె రెడ్డి నాయకులు మాడిశెట్టి ఆనందం, కర్ణవత్తుల దేవేందర్, శ్యాంసుందర్, కాదాసు లక్ష్మణ్, కొడగంటి శ్యామ్, ఉప్పులూటి గణేశ్, తలారి నర్సయ్య, అకుల గంగారెడ్డి, దయ్యాల నారాయణ, గెంటె ప్రశాంత్, ఆకుల గంగాధర్, బోయిని చంద్రయ్య, నరేశ్ పాల్గొన్నారు.

రైతు బంధు రాలె.. రుణమాఫీ కాలె

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 20: ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీకి సంబంధించిన రైతు భరోసా రాలేదు, రుణ మాఫీ కాలేదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి విమర్శించారు. రైతు బంధు వచ్చే పంటకు వేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటనపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. ఇక్కడ పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్ రావు, ఏఎంసీ మాజీ చైర్మన్‌లు అందె సుభాశ్, కొండ రమేశ్‌గౌడ్, పట్టణాధ్యక్షుడు ఎడ్ల సందీప్, నమిలికొండ శ్రీనివాస్, అప్సరు న్నీసా తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

బోయినపల్లి, అక్టోబర్ 20: కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను వంచించి మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. బోయినపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట బైటాయించి నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా మోసం చేయడంతోపాటు రుణమాఫీ చేయలేదని, రైతు బంధు ఇవ్వడం లేదని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ప్రతి రెండు సీజన్లు రైతులకు రైతు బంధు ఇచ్చి రుణమాఫీ చేసిందని అన్నారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలల కాలంలో అన్ని రకాలుగా విఫలమైందని ఆరోపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కత్తెర పాక కొండయ్య, మాజీ జడ్పీటీసీ కొనుకటి లచ్చిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, మాజీ సర్పంచ్ చిందం రమేశ్, బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా నాయకుడు కొంకటి శేఖర్, నాయకులు నిమ్మ శ్రీనివాసరెడ్డి, గుంటి శంకర్, ఐరెడ్డి మల్లారెడ్డి, కవంపల్లి రాములు, భీమనాథుని రమేశ్, లక్ష్మారెడ్డిలున్నారు.

వేములవాడ : పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై నిరసన వ్యక్తం చేస్తూ నినదిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వేములవాడ రూరల్ : మారుపాక నందికమాన్ వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రుద్రంగిలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చందుర్తి : వేములవాడ కోరుట్ల రహదారిపై రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

కోనరావుపేట : సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

సీఎం రేవంత్ గద్దె దిగాలి

గంభీరావుపేట, అక్టోబర్ 20: మండల కేంద్రంలోని తెలంగాణ అమర వీరుల స్తూపం వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నాయకులు, రైతులు ధర్నా చేశారు. మాటల గారడి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపగారి వెంకటస్వామిగౌడ్, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, లింగన్నగారి దయాకర్ రావు, గంధ్యాడపు రాజు, అల్లె సత్యం, రాజు, మోతె రాజిరెడ్డి, వెంకటియాదవ్, లింగంయాదవ్, వెంకటస్వామిగౌడ్, శివయ్య, కిషోర్, నారాయణ, ఎగదండి స్వామి, విజేందర్‌రెడ్డి, ఆనందం, నర్సింగరావు తదితరులున్నారు.

కాంగ్రెస్ సర్కార్‌ను ఎండగడతాం

చందుర్తి, ఆగస్టు 20 : రైతన్నకు రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ సర్కార్‌ను ప్రజాక్షేత్రంలో ఎండగడతామని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య అన్నారు. ఆదివారం రైతు భరోసాపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఇచ్చిన పిలుపు మేరకు పార్టీ శ్రేణులు ఆందోళనకు దిగాయి. కోరుట్ల వేములవాడ ప్రధాన రహదారిపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు భరోసాపై రానున్న రోజుల్లో ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఇక్కడ ప్యాక్స్ చైర్మన్లు తిప్పని శ్రీనివాస్, జలగం కిషన్‌రావు, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ దప్పుల అశోక్, మాజీ సర్పంచ్ సంటి బాబు రావు, మరాటి మల్లిక్, మాజీ ఎంపీటీసీ రమేశ్ రావు, గ్రామాధ్యక్షుడు ముత్యాల నరేశ్, కాపిల్ల శంకర్, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలున్నారు.

గంభీరావుపేట : మండల కేంద్రంలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నేతలు, రైతులు

బోయినపల్లి : నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

వీర్నపల్లిలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

లింగం